TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 83 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ శనివారం.18.10.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




# నేడు రాష్ట్ర బంద్

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ జేఏసీ శనివారం రాష్ట్రబంద్‌కు పిలుపునిచ్చింది. సకల జనులు ఈ బంద్‌లో పాల్గొనాలని విజ్ఞప్తి చేసింది. బీసీల ఆకాంక్షలు ఢిల్లీకి వినిపించేలా నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఈ బంద్‌కు మద్దతునివ్వాలంటూ అన్ని రాజకీయ పార్టీలనూ బీసీ జేఏసీ ప్రతినిధులు కలిసి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రబంద్‌ను జయప్రదం చేయాలని కోరారు. అన్ని రాజకీయ పార్టీలూ ఈ బంద్‌కు మద్దతును ప్రకటించాయి. బీసీ బిల్లును అడ్డుకుంటున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడితేనే మద్దతు ఇస్తామనీ, బంద్‌లో పాల్గొంటామని సీపీఐ(ఎం) స్పష్టం చేసింది. దానిలో భాగంగానే శుక్రవారం రాజ్‌భవన్ ముట్టడిని చేపట్టింది. బిల్లుకు అడ్డుపడుతున్న బీజేపీ కూడా ఈ బంద్‌కు మద్దతు ఇవ్వడం గమనార్హం. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు, గవర్నర్ వ్యవహారశైలికి నిరసనగా శనివారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు, బైక్ ర్యాలీలు నిర్వహిస్తున్నట్టు ప్రకటించింది. రాష్ట్రబంద్ నేపథ్యంలో ప్రయివేటు పాఠశాలలు, కాలేజీ యాజమాన్యాలు స్వచ్ఛందంగా సెలవులు ప్రకటించాయి.




రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తామంటూ కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీ ఇచ్చింది. అందుకనుగుణంగా బీసీల రిజర్వేషన్లకు సంబంధించి అసెంబ్లీలో బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపించింది. అర్నెల్లైనా కేంద్ర ప్రభుత్వం ఆమోదించలేదు. అయితే రాష్ట్ర మంత్రివర్గం ఆర్డినెన్స్‌ను ఆమోదించి గవర్నర్‌కు పంపించింది. దాన్ని కూడా కేంద్ర ప్రభుత్వానికి పంపించారు. ఆర్డినెన్స్‌పైనా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. బీసీ రిజర్వేషన్ల బిల్లు, ఆర్డినెన్స్‌పై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ జీవో నెంబర్ తొమ్మిదిని విడుదల చేసింది. ఆ జీవో ఆధారంగా రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించింది. ఆ జీవోను సవాల్ చేస్తూ రెడ్డి జాగృతి హైకోర్టును ఆశ్రయించింది. ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు జీవో నెంబర్ తొమ్మిదిపై స్టే విధించింది. దీంతో స్థానిక సంస్థల ఎన్నికలు ఆగిపోయాయి. హైకోర్టు స్టేను సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో స్పెషల్‌లీవ్ పిటిషన్ (ఎస్ఎల్‌పీ)ని దాఖలు చేసింది.

అయితే సుప్రీంకోర్టు ఆ స్టేను సమర్థించింది. ఎస్ఎల్‌పీని తిరస్కరించింది. ఈ నేపథ్యంలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం తలపెట్టిన రాష్ట్రబంద్‌కు ప్రాధాన్యత సంతరించుకుంది. కాంగ్రెస్, బీజేపీ మద్దతు ఇస్తుండడంతో బీసీ రిజర్వేషన్లకు అడ్డుగా ఉన్నది ఎవరు?అనే ప్రశ్న అందరిలోనూ తలెత్తుతున్నది. రాష్ట్రబంద్ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకమా?, రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకమా? లేదంటే కోర్టులకు వ్యతిరేకమా?అని బీసీ జేఏసీని పలువురు ప్రశ్నిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం డెడికేషన్ కమిషన్ ద్వారా కులగణన చేపట్టి దాని ఆధారంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఇవ్వాలని నిర్ణయించింది.

అందులో భాగంగానే అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించింది. ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ధర్నా చేపట్టింది. కేంద్రం ఆమోదించకపోవడం వల్లే రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ తొమ్మిదిని విడుదల చేసింది. హైకోర్టు స్టేపై సుప్రీంకోర్టును ఆశ్రయించింది.బీసీలకు రిజర్వేషన్లను కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నదని పలు రాజకీయ పార్టీలు, బీసీ సంఘాలు చెప్తున్నాయి. అయితే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలన్న బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలి. లేదంటే పార్లమెంటులో బిల్లు ఆమోదించి రాజ్యాంగంలో తొమ్మిదో షెడ్యూల్‌లో బీసీ రిజర్వేషన్లను చేరిస్తే శాశ్వత పరిష్కారం లభిస్తుందని బీసీ మేధావులు సూచిస్తున్నారు. అసెంబ్లీలో బీసీ బిల్లును ఆమోదించిన బీజేపీ కేంద్రంలో మాత్రం ఆ పని చేయకుండా అడ్డుకుంటుండడం గమనార్హం. ఇప్పుడు బీసీ రిజర్వేషన్లకు సంబంధించి బంతి కేంద్ర ప్రభుత్వంలో ఉన్నది. కేంద్రం ఆమోదిస్తేనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలవుతాయి. అయితే రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు ఢిల్లీకి తీసుకెళ్లాలని పలు రాజకీయ పార్టీలు కోరుతున్నాయి.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ నామినేషన్



బంజారా హిల్స్ : అమృత్ తెలంగాణ: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు కాంగ్రెస్ అభ్యర్థి వి.నవీన్ యాదవ్ శుక్రవారం రెండు సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. షేక్‌పేట్‌లోని ఎమ్మార్వో కార్యాలయంలోని ఎన్నికల కేంద్రంలో మొదటి సెట్‌ను కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, కార్పొరేటర్ సి.ఎన్.రెడ్డి సమక్షంలో రిటర్నింగ్ అధికారి పి.సాయిరాంకు అందజేశారు. రెండో సెట్‌ను మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్, మేయర్ గద్వాల విజయలక్ష్మీ, కాంగ్రెస్ నాయకులు హబీబా సుల్తానాతో కలిసి అధికారికి సమర్పించారు. అంతకుముందు ఎమ్మార్వో కార్యాలయానికి నవీన్‌యాదవ్ భారీ ర్యాలీగా చేరుకున్నారు. ఇక జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ఐదోరోజు శుక్రవారం 20 మంది 23 నామినేషన్లు దాఖలు చేశారు.

## బీసీ రిజర్వేషన్లకు బీజేపీ అడ్డు

ఖమ్మం :అమృత్ తెలంగాణ: బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటోందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో బీజేపీ నేతలు ప్రధాని మోడీ అపాయింట్‌మెంట్ తీసుకుంటే.. సీఎం నాయకత్వంలో అఖిలపక్షం ఢిల్లీకి వచ్చేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. అజ్ఞానం నుంచి విజ్ఞానం వైపు పయనిస్తూ చెడుపై మంచి విజయం సాధించాలని కోరుకుంటూ అందరి జీవితాల్లో సుఖ సంతోషాలతో వెలుగులు నిండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. సింగరేణి కార్మికులకు దీపావళి కానుకగా రూ.400 కోట్లు బోనస్ ప్రకటిస్తున్నామని, దేశానికి వెలుగులు పంచుతున్న సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్ ప్రకటన పట్ల రాష్ట్ర ప్రభుత్వం తరపున సంతోషం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆర్థిక, సామాజిక, విద్య, రాజకీయ సర్వే నిర్వహించామన్నారు. సర్వే వివరాలతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదింపజేసి గవర్నర్‌కు పంపామని చెప్పారు.

## ప్రభుత్వ బడుల్లో పాలు, అల్పాహారం




హైదరాబాద్ : రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు పాలు, అల్పాహారంతోపాటు మధ్యాహ్న భోజనం అందించేలా ప్రణాళికలను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. వచ్చే ఏడాది జూన్ నుంచి అమలు చేసేలా కార్యాచరణ ప్రణాళికతో ముందుకెళ్లాలని కోరారు. విద్యాశాఖ ఉన్నతాధికారులతో శుక్రవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారులు కె కేశవరావు, వేం నరేందర్‌రెడ్డి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, ఉన్నత విద్యామండలి చైర్మెన్ వి బాలకిష్టారెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా, కళాశాల, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణఆదిత్య, పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈ నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ పేదలకు మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతుల కల్పన కోసం ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులను కోరారు. తొలి దశలో ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) లోపల ఉన్న కోర్ అర్బన్ రీజియన్‌పై దృష్టిసారించాలని సూచించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ స్కూల్ తరహాలో తీర్చిదిద్దాలని చెప్పారు.

ఆటస్థలం, అవసరమైన తరగతి గదులతో పాటు మంచి వాతావరణం ఉండేలా పాఠశాలలుండాలని అన్నారు. ఇందుకు విద్యాశాఖ పరిధిలో ఉన్న స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. సరైన సౌకర్యాల్లేని పాఠశాలలను దగ్గరలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ స్థలానికి తరలించాలని కోరారు. నర్సరీ నుంచి నాలుగో తరగతి వరకు నూతన స్కూల్స్‌ను పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించాలని చెప్పారు.

## పక్కనే కృష్ణమ్మ ఉన్నా.. నీళ్లు రాలే

మక్తల్ :అమృత్ తెలంగాణ: పక్కనే కృష్ణమ్మ ఉన్నా మక్తల్ ప్రాంతానికి నీళు రాలేదని, గత ప్రభుత్వం కాంట్రాక్టర్ల కోసమే ప్రాజెక్టులపై నిర్లక్ష్యం వహించిందని మంత్రులు దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి అన్నారు. పేద ప్రజలకు సంక్షేమ కాంగ్రెస్‌తోనే సాధ్యమని చెప్పారు. నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని పెద్ద చెరువు మిని ట్యాంక్‌బండ్‌లో శుక్రవారం ఎమ్మెల్యేలు, కలెక్టర్ సిక్తా పట్నాయక్‌తో కలిసి మంత్రులు చేప పిల్లలను వదిలారు. అనంతరం మినీ ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేసిన బహిరంగసభలో పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య, క్రీడలు శాఖమంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. పక్కన కృష్ణమ్మ పారుతున్నా గత పాలకుల నిర్లక్ష్యం వల్ల మక్తల్ ప్రాంతానికి నీళ్లు రాలేదన్నారు. గత పాలకులు మైక్ పట్టుకున్న ప్రతిసారీ జీవో కాగితాలు చూపించి కాలం వెళ్లదీశారు తప్ప ప్రాజెక్టులు పూర్తి చేయలేదన్నారు. ఈ ప్రాంతం సస్యశ్యామలం కావాలని నారాయణపేట-మక్తల్-కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. గత పాలకులు పక్కనే ఉన్న ప్రాజెక్టు వదిలేసి.. ఇక్కడి నీళ్లను శ్రీశైలం దగ్గర ఏలూరు బ్యాక్ వాటర్‌కి తరలించేలా చర్యలు చేపట్టారని అన్నారు. మక్తల్‌కి 30 కిలోమీటర్ల దూరంలో కృష్ణమ్మ ఉంటే.. 330 కిలోమీటర్ల దూరం టెల్లర్స్ పెట్టారని విమర్శించారు. నారాయణపేట - మక్తల్ - కొడంగల్ ప్రాజెక్టు పూర్తిచేస్తుంటే అడుగడుగునా అడ్డుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. భూ సేకరణలో భాగంగా భూములు ఇచ్చిన వారికి మంత్రి దామోదర రాజనర్సింహ చొరవతో ఎకరానికి రూ.14 లక్షలు ఉంటే 20 లక్షలు పెంచి ఇచ్చామన్నారు. 94శాతం మంది రైతులు స్వచ్ఛందంగా ప్రాజెక్టుకు భూములు ఇచ్చారని తెలిపారు. ముదిరాజ్ సామాజిక తరగతికి చెందిన వ్యక్తికి మత్స్యశాఖ కేటాయించడం దేశంలోనే ఇదే మొదటిసారి అన్నారు. గతంలో చేపపిల్లల పంపిణీలో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. తాను బాధ్యతలు తీసుకున్న తర్వాత మత్స్య శాఖను ప్రక్షాళన చేశామని, అన్ని చెరువుల దగ్గర చేప గుర్తు వున్న బోర్డు ఏర్పాటు చేశామని తెలిపారు. అందులో



చేప రకం, ఎన్ని చేపలు వదిలాం, సంఘం అధ్యక్షుని పేరు ఉంటుందని అన్నారు. ఈరోజు ప్రారంభం చేసిన చేపల విడుదల ద్వారా 5 లక్షల కుటుంబాలకు ఉపాధి కలుగుతుందని వివరించారు.

బీసీ సమాజంలో నూటికి నూరు శాతం కమిట్‌మెంట్ ఉన్న నాయకుడు మంత్రి వాకిటి శ్రీహరి అని, ప్రజలకు సేవ చేయాలని తపన ఉన్న నాయకుడని వైద్యఆరోగ్య శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. తమ ప్రభుత్వంలో 100 శాతం రాయితీతో 26 వేల చెరువుల్లో 88 కోట్ల చేపపిల్లలు, 10 కోట్ల రొయ్య పిల్లలు పంపిణీ చేస్తున్నామని వివరించారు. బీసీ సమాజంలో నాయకత్వం ఎదగాలి తద్వారా వెనుకబడిన కులాలకు, బడుగు బలహీన వర్గాలకు సామాజిక న్యాయం అందుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గీత సెల్ చైర్మెన్ నాగరాజుగౌడ్, బీకేఆర్ ఫౌండేషన్ బాలకృష్ణారెడ్డి, మత్స్యశాఖ జిల్లా అధ్యక్షులు కాంతు, మక్తల్ అధ్యక్షులు కొల్ల వెంకటేష్, నాయకులు అంజయ్య చారి, పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి, ప్రశాంత్ కుమార్ రెడ్డి, ఆనంద్‌గౌడ్, గాయత్రి, అనిల్, గణేష్, వి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాగృతిలో భారీగా చేరికలు..

హైదరాబాద్: అమృత్ తెలంగాణ: తెలంగాణ జాగృతిలో వివిధ పార్టీల నాయకులు చేరారు. శుక్రవారం బంజారాహిల్స్ లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఉప్పల్, నాంపల్లి, చార్మినార్ నియోజకవర్గాలకు చెందిన నాయకులకు అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత గారు వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. జాగృతి నాయకులు గోపు సదానందం, పడాల మనోజ్ గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు శర్మన్, సురేశ్ రామారావు, సతీశ్, అనిల్, రాజు, బాలకృష్ణ, కృష్ణా నాయక్, రాములు తదితరులు జాగృతిలో చేరారు. కార్యక్రమంలో జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, నాయకులు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యులపై దాడులు ఆపాలి

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అత్యవసర వైద్య సేవలందిస్తూన్న గ్రామీణ వైద్యులపై దాడులను ఆపాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్




చేశారు. తెలంగాణ గ్రామీణ వైద్యుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ హుస్సేన్, నాయకులు నర్సింహా ఆధ్వర్యంలో శుక్రవారం పలువురు గ్రామీణ వైద్యులు కల్వకుంట్ల కవితను కలిసి తమ సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు.

# అస్పిరేషనల్ బ్లాకులో భాగంగా ఇంగ్లీష్ ఫౌండేషన్ లర్నింగ్ కార్యక్రమం పర్యవేక్షణ: జిల్లా కలెక్టర్ రాజర్షి షా.





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అస్పిరేషనల్ బ్లాక్ పరిధిలో అమలవుతున్న ఇంగ్లీష్ ఫౌండేషన్ లర్నింగ్ ప్రోగ్రామ్ అమలు తీరును జిల్లా కలెక్టర్ రాజర్షి షా శుక్రవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటిస్తూ, వారు నేర్చుకుంటున్న ఇంగ్లీష్ పాఠాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు స్టోరీస్, పోయెమ్స్, టూ లెటర్ వర్డ్స్, త్రీ లెటర్ వర్డ్స్, ఫోర్ లెటర్ వర్డ్స్ వంటి పదాలు చదవడం, రాయడం ప్రదర్శించారు. ఈ కార్యక్రమం వలన తాము ఇంగ్లీష్ నేర్చుకోవడంలో మంచి అభివృద్ధి సాధిస్తున్నామని విద్యార్థులు తెలిపారు. ఇంగ్లీష్ భాష ఇప్పుడు ప్రతి విద్యార్థికి అత్యవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులు ప్రతిరోజూ క్రమశిక్షణతో చదవడం, రాయడం అలవాటు చేసుకోవాలి. ఇంగ్లీష్ నేర్చుకోవడం ద్వారా భవిష్యత్తులో అనేక అవకాశాలు లభిస్తాయి అని విద్యార్థులను ప్రోత్సహించారు.

విద్యార్థుల ఆంగ్ల భాషా ప్రావీణ్యాన్ని పెంచేందుకు రూపొందించిన ప్రత్యేక పుస్తకంలోని వర్క్ షీట్స్ ను ప్రతిరోజు పూర్తి చేయాలని ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా గుణాత్మక విద్య కోఆర్డినేటర్ అజయ్ ఈ కార్యక్రమం అమలు విధానాన్ని, ఇప్పటి వరకు సాధించిన ఫలితాలను వివరించారు. ఈ కార్యక్రమం లో ఎంఈఓ అనిత, కమ్యూనిటీ మొబిలైజింగ్ ఆఫీసర్ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా శుక్రవారం నార్నూర్ మండలం గుండాల గ్రామాన్ని సందర్శించి, అక్కడ జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు.



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ఈ సందర్భంగా ప్రతి ఇంటి నిర్మాణ దశను ప్రత్యక్షంగా పరిశీలించి, కూలీలు, లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడారు. ఇళ్ల నిర్మాణం నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం కల్పిస్తున్న గృహాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం గృహ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించిందని, ప్రతి లబ్ధిదారుడు స్వంత గృహం కలగటం ప్రభుత్వం ప్రధాన లక్ష్యమన్నారు. ఎక్కడైనా సాంకేతిక లేదా పరిపాలనా ఇబ్బందులు ఉంటే వెంటనే తెలియజేయాలనీ సూచించారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి, బేస్‌మెంట్ నిర్మాణం, పైకప్పు పనుల పురోగతిని ఆయన పరిశీలించారు. ఇంకా పూర్తికాని ఇళ్లు తక్షణమే పూర్తి చేసేలా కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ సందర్భంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ రవీందర్, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నార్నూర్ ఎంపీడీవో కార్యాలయ సమీపంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న ట్రైబల్ మ్యూజియం, లైబ్రరీ పనులను జిల్లా కలెక్టర్ రాజర్షి షా శుక్రవారం సాయంత్రం పరిశీలించారు.





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ఈ సందర్భంగా కలెక్టర్ నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి, పనులను నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మ్యూజియం భవనం గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఉండే విధంగా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. భవన నిర్మాణంలో స్థానిక శిల్ప కళా వైభవాన్ని ప్రతిఫలించేలా డిజైన్ చేయాలని, పర్యాటకులను ఆకర్షించేలా మ్యూజియం నిర్మాణం ఉండాలని తెలిపారు. లైబ్రరీలో గిరిజన చరిత్ర, సాహిత్యం, భాషలపై ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. లైబ్రరీ ద్వారా విద్యార్థులు, పరిశోధకులకు ఉపయోగపడే వనరులను సమకూర్చే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిర్మాణ పనుల్లో ఎటువంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా ప్రతిరోజు పనుల ప్రగతిని పర్యవేక్షించాలని, పనుల నాణ్యత పై పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (DRDO) రవీందర్, ఎంపీడీవో, ఇంజనీరింగ్ అధికారులు, గిరిజన సంక్షేమ శాఖ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మద్యం దరఖాస్తులకు రేపే 18.10.2025 చివరి రోజు.





అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి నిర్మల్ జిల్లా లోని (47) మద్యం దుకాణాల కు నేడు ఒక్క రోజు సాయంత్రం వరకు (160) దరఖాస్తులు వచ్చాయని, నేటి వరకు మొత్తం (306) దరఖాస్తులు వచ్చాయని శ్రీ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారీ, నిర్మల్ తెలిపారు.

రేపు 18.10.2025 నాడు దరఖాస్తు లకు చివరి రోజు అని తెలిపారు.

రేపు చివరి రోజు దరఖాస్తులు మరింత ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

దరఖాస్తు దారులకు ఏ ఇబ్బంది రాకుండా ఐదు (5) కౌంటర్ లు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన్నట్లు తెలిపారు.

అదే విధంగా SBI branch ప్రత్యేక కౌంటర్ కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

గత పాలసీ లో చివరి తేదీ న (701) దరఖాస్తులు వచ్చాయని ఈసారి ఆ సంఖ్య మరింత పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. రేపు చివరి రోజు న 10.00 am నుంచే ముందు గానే దరఖాస్తులు దాఖలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. 01.12.2023 నుంచి 30.09.2025 వరకు గెజిట్ సీరియల్ నెంబర్ 1 నుంచి 47 వరకు (22) నెలల కాలం లో ప్రతి మద్యం షాపు ద్వారా జరిగిన క్రయ విక్రయాలు జిల్లా ఎక్సైజ్ కార్యాలయం నోటీస్ బోర్డు లో పెట్టడం జరిగింది.

అడిగిన వారికి WhatsApp ద్వారా పూర్తి వివరాలు ఇవ్వాలని అధికారులకు సూచించారు.

Applications / దరఖాస్తులను జిల్లా కార్యాలయం లో ఉచితంగా ఇస్తామని తెలిపారు.

దరఖాస్తులను రేపు అక్టోబరు 18 తేదీ సాయంత్రం వరకు స్వీకరిస్తారు.

అక్టోబరు 23న మద్యం దుకాణాల దరఖాస్తులను లాటరీ పద్ధతి లో డ్రా ద్వారా జిల్లా కలెక్టరు గారి ఆధ్వర్యంలో ఎంపిక చేస్తారు. ప్రతి దరఖాస్తుకు ఆధార్ కార్డు లేదా పాన్ కార్డు, మరియు మూడు (3) కలర్ పాస్పోర్ట్ సైజ్ ఫోటో లు జత చేయాలి. ప్రతి దరఖాస్తు వెంబడి రూ.3,00,000/- (మూడు లక్షలు) దరఖాస్తు రుసుంగా నాన్ రిఫండబుల్ ఫీ చెల్లించాలి. ఒక వ్యక్తి ఎన్ని దరఖాస్తులైన వేయడాని అవకాశం ఉంటుంది. ఒకరు ఎన్ని మద్యం దుకాణాలకైనా దరఖాస్తులను వేయడానికి అవకాశం కల్పించారు.

డిడి లేద చలాన్లను "జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి, నిర్మల్ పేరు మీద ( District Prohibition and Excise Officer, Nirmal% ýñ<' %Commissioner Prohibition and Excise, Telangana at Hyderabad " పేరున తీయాల్సి ఉంటుంది.

దరఖాస్తు ఫారాలను జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్-అధికారి

నిర్మల్, 2వ అంతస్తు. రూం నెం.13 లోని, IDOC, కలెక్టరేట్, నిర్మల్ లో దాఖలు చేయాలని ఒక ప్రకటన లో తెలిపారు. మరిన్ని వివరాలు తెలుసుకోవడానికి ఈ దిగువ ఫోన్ నంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

Md. Abdul Razak, Excise Superintendent, DP&EO, Nirmal. 8712658774 From. Md. Abdul Razak, District Prohibition and Excise Officer, Nirmal.

# ఆదివాసి సంప్రదాయాలు మన గర్వకారణాలు : కలెక్టర్ రాజర్షి షా



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా



హాజరైన ప్రజలు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : జిల్లా కలెక్టర్ రాజర్షి షా నార్నూర్ మండలంలోని గుండాల గ్రామంలో గ్రామస్థులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మన ఆదివాసి సంస్కృతి, సంప్రదాయాలు మన గర్వకారణాలని, వాటిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. పిల్లల విద్యపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని సూచిస్తూ, పిల్లలు చదువుతో పాటు మన భాషను కూడా నేర్చుకోవాలన్నారు. ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని సూచించిన కలెక్టర్, అనారోగ్య సమయంలో ప్రభుత్వ ఆసుపత్రులను వినియోగించుకోవాలని, ఉచితంగా మంచి వైద్యం అందుబాటులో ఉందని తెలిపారు. ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రజల సహకారంతోనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. అనంతరం గ్రామస్తులు కలెక్టర్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ రవీందర్, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# దళితులకే డిసిసి పదవిని ఇవ్వాలి..


## సమత ఫౌండేషన్ చైర్మన్ నీరటి సమతా సుదర్శన్ డిమాండ్...



ఏఐసిసి పెద్దలు అజయ్ సింగ్ కు వినతి పత్రం అందజేస్తున్న సమత ఫౌండేషన్ చైర్మన్ నీరటి సమతా సుదర్శన్

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి అక్టోబర్ 17 అమృత్ తెలంగాణ నీరటి సమతా సుదర్శన్ మాట్లాడుతూ సామాజిక సమీకరణాల్లో భాగంగా నిర్మల్ డీసీసీ పదవిని దళితుడైన నీరటి సుదర్శన్ (సమత సుదర్శన్) కు ఇవ్వాలని ఆయన అన్నారు ఏఐసీసీ పెద్దలు అజయ్ సింగ్ కు వినతి పత్రాన్ని నీరటి సుదర్శన్ అందించారు బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ గ్రామపంచాయతీలో మొదలుకొని పార్లమెంట్ వరకు సామాజిక ఆర్థిక రాజకీయ రంగంలో జరిగిన అన్యాయాన్ని పూడ్చేందుకు సామాజిక న్యాయాన్ని అందించేందుకు కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే లు దేశవ్యాప్తంగా భరోసాన్ని కలిగిస్తున్న సందర్భంలో దళితులు, మైనార్టీ జనరల్ ప్రజలకు సామాజిక న్యాయం చేసే దిశగా కాంగ్రెస్ పార్టీ అడుగులు వేస్తుంది ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలోని నాలుగు జిల్లాలకు ఎస్సీ ,ఎస్టీ ,బీసీ ,మైనారిటీ , జనరల్ కు సముచిత న్యాయం చేసేందుకు ఏఐసీసీ,పీసీసీ ఆలోచిస్తున్న ఈ తరుణంలో సామాజిక సమీకరణాల ఆధారంగా నిర్మల్ డిసిసి పదవికి నాకు ఇవ్వడానికి అన్ని అర్హతలు ఉన్నాయని నాకు డిసిసి పదవి ఇచ్చే విధంగా ఎఐసిసి పెద్దలు డిసిసి ఎలక్షన్ కమిటీ ఇన్చార్జ్ అజయ్ సింగ్, కు వినతి పత్రము ఇవ్వడం జరిగింది. కచ్చితంగా ఎఐసిసి అధిష్టానం దళితులకు మైనార్టీ ,జనరల్ వర్గాలకు న్యాయం చేస్తుందని తెలిపారు

## రేపటి బి. సి. సంఘాల బంద్ కు సంపూర్ణ మద్దతూ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్.



బీసీ బందుకు సంపూర్ణ మద్దతు పలికిన ఎమ్మెల్యే రామారావు పటేల్

నిర్మల్ జిల్లా బైంసా అక్టోబర్ 17 అమృత్ తెలంగాణ బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని బి. సి సంఘాల ఆధ్వర్యంలో రేపు చేపడుతున్న బంద్ కు సంపూర్ణ మద్దత్తు ప్రకటిస్తున్నట్లు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తెలియజేశారులి.బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావ్ బంద్ కు మద్దత్తు తెలిపారన్నారు. తాను ఒక బి. సి. నాయకుడినని బిసిలకు 42 శాతం రిజర్వేషన్ సాధించేవరకు పోరాటం లో పాల్గొంటానన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆసమర్థత వల్లే బిసిలకు అన్యాయం జరుగుతుందన్నారు. రేపు చేపట్టే బంద్ లో మండలాల వారీగా కార్యకర్తలు, నాయకులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## 'విలువైన ఉద్యోగిని కోల్పోయం'



హైదరాబాద్: అమృత్ తెలంగాణ: మెదక్ రీజనల్ డెస్క్ ఇన్‌చార్జీ అనిల్ కుమార్ గుండెపోటుతో అకాల మృతి పట్ల హైదరాబాద్ లోని నవతెలంగాణ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం సంతాప సభ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి సీజీఎం పి.ప్రభాకర్‌తో పాటు సిబ్బంది నివాలర్పించారు. విలువైన ఉద్యోగున్ని కోల్పోవడం చాలా బాధకరమని, ఆయన కుటుంబసభ్యులకు సంస్థ, సిబ్బంది తరుపున సీజీఎం ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నాలుగేండ్లపైగా సంస్థలో పని చేస్తూ డెస్క్ ఇన్‌చార్జీ స్థాయికి అనిల్ కుమార్ ఎదిగారని, తోటి ఉద్యోగులతో అన్యోన్యంగా ఉంటూ పని పట్ల నిబద్ధతో ఉండేవారని ఆయన కొనియాడారు. గుండెపోటుతో అనిల్ కుమార్ చనిపోవడం చాలా బాధించిందని, తోటి సహచరున్ని కోల్పోయమని బుక్ హౌస్ ఎడిటర్ ఆనందాచారి విచారం వ్యక్తం చేశారు.

సంస్థ పట్ల నిబద్ధత, అంకిత భావంతో అనిల్ కుమార్ పని చేశారని మొఫిషల్ ఇన్‌చార్జీ వేణు భావోద్వేగానికి గురైయ్యారు. హెచ్ ఆర్ జనరల్ మేనేజర్ పి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అందరితో కలుపుగోలుగా ఉంటూనే తాను పని చేస్తూ, ఇతరుల చేత పని చేయించిన వ్యక్తి అనిల్ అని తెలిపారు.మంచి మిత్రుని కోల్పోయమని బోర్డు సభ్యులు, వెబ్ సైట్ ఇన్‌చార్జీ మోహన్ కృష్ణ విచారం వ్యక్తం చేశారు. పని పట్ల అంకిత భావంతో ఉండేవారని చెప్పారు.

## బీసీ రిజర్వేషన్లపై బీజేపీ నాటకం..

రాజన్న సిరిసిల్ల :అమృత్ తెలంగాణ: బీసీ రిజర్వేషన్లపై బిజెపి నాటకం ఆడుతుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్ అన్నారు. సిరిసిల్లలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని బీసీ సంఘాల జేఏసీ అక్టోబర్ 18న రాష్ట్ర బందుకు పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ బందులో బీసీ సంఘాలన్నీ బిజెపికి వ్యతిరేకంగా పోరాటం చేస్తేనే సీపీఐ(ఎం) మద్దతుగా పాల్గొంటుంది. లేకుంటే స్వతంత్రంగా బీసీ రిజర్వేషన్లకు పోరాటం చేస్తుందని బందులో స్వతంత్రంగా పాల్గొంటుందినీ రమేష్ పేర్కొన్నారు. రాష్ట్రంలో మద్దతు ఇస్తూ కేంద్రంలో బీసీ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టకుండా అడ్డుకుంటుందని అన్నారు. బీసీలకు ద్రోహం చేస్తున్న బిజెపి పార్టీ విధానాలపై బీసీ ప్రజలందరూ వ్యతిరేకించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. హిందూ మతం పేరు చెప్పుకొని బీసీల ఓట్లు దండుకుంటూ అగ్ర కులాల వారు అధికారం చెలాయిస్తూ బీసీలను రాజ్యాధికారం నుండి దూరం ఉంచాలని, బిసి రిజర్వేషన్ బిల్లును కావాలని అగ్రకులాల పార్టీ అయినా.. బిజెపి అడ్డుకుంటుందని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించేంతవరకు బీసీల పక్షాన సీపీఐ(ఎం) పోరాటం చేస్తుంది అని అన్నారు.

# వైద్యుల సలహా మేరకే మందులను, టాబ్లెట్లను వాడాలి - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.

ఎలాంటి అస్వస్థత కైన వైద్యుల వద్ద చికిత్స ఉత్తమం
మూఢనమ్మకాలను, నాటు వైద్యాన్ని నమ్మ వద్దని సూచన.
మారుమూల గ్రామాల ఆదివాసీల కై మెగా మెడికల్ క్యాంపు ఏర్పాట్లు.
ఇచ్చోడ మండలం మేడిగూడ గ్రామం నందు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు.
పాల్గొన్న 250 మంది మారుమూల ఆదివాసీ గిరిజనులు
జనరల్ మెడిసిన్, యూరాలజీ, గైనకాలజీ, ఆప్తమాలజీ, డెంటల్ మరియు చర్మ వ్యాధుల,
పీడియాట్రిషన్, ఆర్థోపెడిక్ లలో నిష్ణాతులైన వైద్య బృందం చే చికిత్స.
స్కూలు విద్యార్థులకు ప్రజలకు కంటి పరీక్షలు.
25 మందికి ఉచితంగా శస్త్ర చికిత్సలు అందేలా చర్యలు.
యువతకు, ప్రజలకు గంజాయి మరియు సైబర్ క్రైమ్, ట్రాఫిక్ నియమాలపై అవగాహన.





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : మారుమూల ఆదివాసి గ్రామాలలో ఉంటున్న ప్రజలకు వైద్య సేవలను అందించాలని సద్దుదేశంతో జిల్లా పోలీసు యంత్రాంగం తరపున ఇచ్చోడ మండలం మారుమూల మేడిగూడ గ్రామం నందు ఆదిలాబాద్ లోని ప్రైవేట్ ఆసుపత్రులు శ్రీకృష్ణ హాస్పిటల్, క్రోమ్ ఆస్పత్రి, హర్ష క్లినిక్, సాయిరాం ఆస్పత్రి వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ప్రారంభించడం జరిగింది. మొదటగా జిల్లా ఎస్పీకి గ్రామ ప్రజలు డప్పు వాయిద్యాల నడుమ స్వాగతం పలికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మెగా ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా ఎస్పీ, అదనపు ఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్ తో, వైద్య బృందం తో కలిసి రిబ్బన్ కట్ చేసే ప్రారంభించారు. ముఖ్యంగా ఈ వైద్య శిబిరం నందు జనరల్ మెడిసిన్, ఆప్తమాలజీ, గైనకాలజీ, డెర్మటాలజీ, డెంటల్, పీడియాట్రిషన్, ఆర్థోపెడిక్ లలో నిష్ణాతులైన వైద్య బృందం చే వైద్య చికిత్సలను అందజేయడం జరిగింది.ఈ వైద్య శిబిరం నందు ఇచ్చోడ మండలం మేడిగూడ గ్రామము మరియు పరిసర గ్రామాల నుండి దాదాపు 250 మంది ఆదివాసి ప్రజలు వైద్య శిబిరం నందు పాల్గొని వైద్య చికిత్సలను పొందడం జరిగింది. ముఖ్యంగా మేడిగూడ గ్రామం నందు బాలికల హాస్టల్ విద్యార్థులు కంటి పరీక్షలను ఉచితంగా నిర్వహించుకోవడం జరిగింది. ప్రజలకు నిర్వహించిన కంటి పరీక్షలలో దాదాపు 25 మందికి శస్త్ర చికిత్స అవసరం కాక వారికి ఉచితంగా స్థానిక హాస్పిటల్ నందు శస్త్రచికిత్సలను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆదివాసీలు వైద్యులను సంప్రదించిన తర్వాతనే మందులను, టాబ్లెట్లను, గోలీలను వాడాలని సూచించారు. అనవసరంగా జ్వరం టాబ్లెట్లు, నొప్పి టాబ్లెట్లను వాడటం వల్ల కిడ్నీ సమస్యలు, నరాలకు సంబంధించిన సమస్యలు సంభవిస్తాయని తెలిపారు. ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో ప్రజలందరూ వైద్య చికిత్సలను పొంది ఉచితంగా మందులను మాత్రమే వాడాలన్నారు. అనవసరంగా చిన్న సమస్యలకే మందులను వాడి లేని సమస్యలను కొనితెచ్చుకోకూడదు అన్నారు. అదేవిధంగా గ్రామాలలో ఎలాంటి వైద్య సహకారం వచ్చిన ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులను సంప్రదించాలని బాబాలను, మూఢనమ్మకాలను, చెట్ల మందులను వాడడం శ్రేయస్కరం కాదని సూచించారు. అదేవిధంగా ఆదివాసీలు గంజాయి కి దూరంగా ఉండాలని, గంజాయిని పండించడం వాడటం వ్యాపారం చేయడం వల్ల సమాజం నష్టపోతుందని అదేవిధంగా దానికి బానిస ఆయన కుటుంబాలు రోడ్డున పడతాయని తెలియజేశారు. ముఖ్యంగా యువత రోడ్డు ప్రమాదాలు జరగకుండా సరైన వయస్సు వచ్చిన తర్వాతనే లైసెన్స్ తీసుకొని వాహనాలను నడపాలని మైనర్ డ్రైవింగ్ చేయడం వల్ల రోడ్డు ప్రమాదాలు కారణమై ప్రాణనష్టం సంభవిస్తుందని తెలిపారు. వాహనం నడిపే సమయంలో రోడ్డు నియమాలను సక్రమంగా పాటిస్తూ హెల్మెట్ ధరించాలని సూచించారు. యువత సైబర్ క్రైమ్ బారిన పడకుండా ఉండాలని, ప్రస్తుత సైబర్ నేరగాళ్లు వినియోగిస్తున్న నూతన పద్ధతులపై ప్రజలకు యువతకు వివరించారు. సైబర్ క్రైమ్ ప్రస్తుతం ఆన్లైన్ నందు జరుగుతున్న మోసాలు ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్, స్టాక్ మార్కెట్ ఫ్రెండ్, సోషల్ మీడియా ఫ్రాడ్ ఇలాంటివి జరుగుతున్న సందర్భంలో అవగాహన ప్రతి ఒక్కరికి ఉండాలని తెలియజేశారు. అదేవిధంగా డయల్ 100 ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఎలాంటి అత్యవసర సమయంలోనైనా డయల్ హండ్రెడ్ సంప్రదించాలని జిల్లా పోలీసు యంత్రాంగం నిమిషాల వ్యవధిలో సంఘటన స్థలాలకు చేరుకొని సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తుందని తెలిపారు. అదేవిధంగా మైనర్ డ్రైవింగ్ చేయకుండా ఉండాలని సరైన వయస్సు వచ్చిన తర్వాత వారికి లైసెన్స్ మేళాను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని అర్హత ఉన్న వారు ప్రభుత్వ విధివిధానాల ప్రకారం లైసెన్స్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటుగా, ఉట్నూర్ అదనపు ఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్, ఇచ్చోడా సీఐ బండారి రాజు, ఎస్ఐ వి పురుషోత్తం, డాక్టర్లు ఆడే క్రాంతి, రజిత క్రాంతి, సాయికిరణ్, రాహుల్ పుష్కర్, సాయిరాం, మహేష్, పోలీసు అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, పోలీసు వైద్య సలహాదారుడు శాంతరాజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిసి బందుకు సంపూర్ణ మద్దతు ప్రకటించిన సమత ఫౌండేషన్ చైర్మన్ నీరటి సమత సుదర్శన్....



సమత ఫౌండేషన్ చైర్మన్ నీరటి సమత సుదర్శన్

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి అక్టోబర్ 17 అమృత్ తెలంగాణ బీసీ సంఘాలు తలపెట్టిన నేటి బందును విజయవంతం చేయాలని నీరటి సమత సుదర్శన్, అన్నారు బందుకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నాం ఈ దేశంలో 50 శాతానికి పైగా ఉన్న బీసీలకు స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్న సామాజిక ఆర్థికంగా రాజకీయంగా వెనుకబాటుకు గురి చేయడం జరిగింది. నేటికి పంచాయితీ నుండి పార్లమెంట్ వరకు బీసీలకు అన్యాయం చేస్తుంటే బీసీలు దేశంలో 50 శాతం కన్నా ఉన్న బీసీలు సర్వ రంగాల్లో వెనుకబడి ఉన్న బీసీలను దేశ ప్రగతిలో భాగస్వాములను చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వము మొదటి దశలో స్థానిక ఎన్నికలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడం జరిగింది. దీనికి వ్యతిరేకంగా అగ్రకులాలు అయినా రెడ్డి జాగృతి పేరుతో బీసీల నోటికాడే ముద్దను లాగేస్తున్నారు. ఇది సమంజసం కాదని దీన్ని ఖండిస్తున్నట్టు సూచించారు. ఈ దేశ ప్రగతిలో బీసీల భాగస్వామ్యం 50 శాతం ఉండి కూడా ఈ దేశ అభివృద్ధికి ముఖ్య కారణమైన బీసీ బిడ్డల అభివృద్ధిని అడ్డుకోవడం వేము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వము అధికారంలో ఉన్నప్పటికిని ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ కనుసైగల్లో పనిచేస్తూ బీసీ బిల్లును గవర్నర్ వద్ద పెండింగ్లో ఉంచి సాంకేతిక కారణాలతో అడ్డుకోవడం రాజ్యాంగ ప్రకారం 50% రిజర్వేషన్ ఉండాలన్న నిబంధన లేనప్పటికీ సుప్రీంకోర్టు సాంకేతిక కారణాలతో బీసీ బిల్లు అడ్డుకోవడంలో బిజెపి ఆర్ఎస్ఎస్ లు కీలకపాత్ర పోషించి దేశంలో బీసీ మనుగడను అడ్డుకుంటూ బీసీలకు ప్రజలను అన్యాలకు గురిచేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్న బిజెపి మరియు ఆర్ఎస్ఎస్ ధమన నీతిని బీసీలు గమనించాలి బిజెపి బీసీల శత్రు పార్టీగా చూడాల్సిన అవసరం ఉ ఒదనిన భావించాలి ఈ కార్యక్రమంలో సమత సుదర్శన్ చైర్మన్ సమత ఫౌండేషన్ కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులతో పాటు సాహెబ్ రావు ఆర్గనైజర్, సి యు అనిల్ కుమార్, సభ్యులు సాజిత్ ,ముత్యం, సాయి కృష్ణ తదితరులు పాల్గొనడం జరిగింది

# ఎంబిబిఎస్ సీటు సాధించిన విద్యార్థినిని అభినందించిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



సన్మానిస్తున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : రజక సంఘం నాయకులు జక్కుల రాజన్న- అర్పణ దంపతుల కుమార్తె జక్కుల శ్రేష్ఠ బంగారి గూడ మోడల్ పాఠశాల చదువుతూ ఇటీవల ములుగులో మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించింది. తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఆదిలాబాద్ జిల్లాకేంద్రంలోని రాం నగర్ కాలనీలోని వారి కలిసి విద్యార్థిని శ్రేష్ఠను శాలువాతో సన్మానించి అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ సాధారణ కుటుంబంలో పుట్టి కష్టపడి ప్రభుత్వ విద్యను అభ్యసించి డాక్టర్ సీటు సాధించడం ఏంతో అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో సైతం ఇదే విధంగా ఎంబిబిఎస్ పూర్తిచేసి పేద ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని

ఆకాంక్షించారు. రోజు వారి కులవృత్తి చేస్తూనే జక్కుల రాజన్న దంపతులు తమ కూతురిని ఉన్నత చదువులు చదివించడం పై వారిని ఎంతగానో అభినందించారు. కార్యక్రమంలో మావల మండల అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, గోవర్ధన్ రెడ్డి, రాజన్న, రహీం ఖాన్, సురేష్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# "తెలంగాణ బంద్" ను కాంగ్రెస్ పార్టీ పక్షాన మద్దతు:బోరంచు శ్రీకాంత్ రెడ్డి



అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ తెలంగాణ రాష్ట్ర బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో, 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం 18 అక్టోబర్ 2025 (రేపు) న జరగబోయే "తెలంగాణ బంద్" ను కాంగ్రెస్ పార్టీ పక్షాన మద్దతు తెలుపుతూ ప్రజలందరూ స్వచ్ఛందంగా బంద్ పాటించాలని కోరుతున్నాము. బంద్ లో భాగంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని అంబెడ్కర్ చౌరస్తాకు ఉదయం 9 గంటలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా విభాగం, యువజన, విద్యార్థి, కార్మిక, రైతు విభాగాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరుతున్నాను. ఇట్లు.. మీ బోరంచు శ్రీకాంత్ రెడ్డి తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

# ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పై ఆగ్రహం



జగిత్యాల అమృత్ తెలంగాణ అక్టోబర్ 17 ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య నివేదికలు (రిపోర్టులు) ఇవ్వడంలో జరుగుతున్న జాప్యంతో రోగులు తీవ్ర అసహనానికి గురయ్యారు. శుక్రవారం, 15 రోజుల క్రితం పరీక్షలు చేయించుకున్నవారు కూడా నివేదికల కోసం ఆసుపత్రికి వచ్చారు. మరుసటి రోజు ఇవ్వాల్సిన నివేదికలు ఎందుకు ఆలస్యం చేస్తున్నారని ప్రశ్నించగా సిబ్బంది సరైన సమాధానం చెప్పలేకపోయారు. రక్త, మూత్ర పరీక్షల కోసం రెండు వారాల క్రితం నమూనాలు ఇచ్చామని, నివేదికలు రాకపోవడంతో మందులు తీసుకోవడంలో ఇబ్బందులు పడుతున్నామని రోగులు ఆవేదన వ్యక్తం చేశారు. టీ హబ్ మెడికల్ ల్యాబ్ మేనేజర్ తమ వద్దకు వచ్చిన నమూనాలను వెంటనే పరీక్షించి ఆసుపత్రులకు పంపిస్తున్నామని తెలిపారు. ఆసుపత్రి ఆర్ఎంవోను సంప్రదించే ప్రయత్నం చేసినా స్పందన రాలేదు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



నకిరేకల్ :అమృత్ తెలంగాణ: నకిరేకల్ పట్టణానికి చెందిన సమ్మెట సత్తయ్య కుమార్తె వివాహానికి స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# ఆదిలాబాద్ జిల్లా మాన్కాపూర్ దండారి ఉత్సవాల్లో పాల్గొని సందడి చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : గుడిహత్నూర్ మండలంలోని మాన్కాపూర్ గ్రామంలో నిర్వహించిన దండారి ఉత్సవాల్లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఏఎస్పీ కాజల్ సింగ్ పాల్గొని గిరిజన సంప్రదాయ గుస్సాడి నృత్యం చేస్తూ సందడి చేశారు.

ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ,

గిరిజనుల సాంప్రదాయాలు మన సమాజానికి అద్దం పట్టేవి, ఇలాంటి దండారి గుస్సాడి ఉత్సవాలు ఐక్యత, సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడటంలో కీలకం అని అన్నారు, ఈసందర్భంగా ఏఎస్పీ కాజల్ సింగ్ గిరిజన మహిళలతో కలసి ఎంతో ఉత్సాహంతో నృత్యం చేయడంపై గిరిజన మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ పటేల్ సర్మేడీలు కలిసి ఎస్పీ అఖిల్ మహాజన్, ఏఎస్పీ కాజల్ సింగ్ ని శాలువాతో సన్మానించారు, కార్యక్రమంలో ఇచ్చోడా సీఐ బండారి రాజు, గుడిహత్నూర్ ఎస్సై శ్రీకాంత్ మరియు గ్రామ పటేల్లు, సర్మేడీలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం



ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ అక్టోబర్ 17 జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో శుక్రవారం మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగాం రాజు ప్రారంభించారు. నాణ్యమైన మక్కలను 14% తేమతో తీసుకుని క్వింటాకు 2,400 రూపాయల మద్దతు ధర పొందమని రైతులకు సూచించారు. కార్యక్రమంలో తహసిల్దార్ వరప్రసాద్, వ్యవసాయ అధికారి అకు రాజ్ కుమార్, మార్కెట్ వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి, సహకార సంఘ చైర్మన్ బద్దం గోపి, రాజకీయ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# బాల్య మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నకిరేకల్ : అమృత్ తెలంగాణ: మండలంలోని నోముల గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన రాచకొండ జానయ్య మాతృమూర్తి రాచకొండ లక్ష్మమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న బాల్యమిత్రులు జానయ్య కుటుంబానికి శుక్రవారం రూ. 23 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆర్థిక సహాయం అందజేసిన వారిలో బాల్యమిత్రులు బాదీని రాము, దొంత చంద్రశేఖర్, బోల్లి కొండ సైదులు, దిండుగాల రాము, రాచకొండ నవీన్, కందాల కళ్యాణ్ చక్రవర్తి, భూపతి సతీష్, ఎండి ఆఫీస్, దిండుగాల నాగరాజు, మాచర్ల జలంధర్, యరకల సైదులు తదితరులు ఉన్నారు.

# జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా దరఖాస్తు అందజేసిన : జువ్వాడి నర్సింగరావు





జగిత్యాల అమృత్ తెలంగాణ అక్టోబర్ 17అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు తెలంగాణ జిల్లాల్లో జరుగుతున్న జిల్లా నూతన కమిటీ అధ్యక్షులు దరఖాస్తు స్వీకరణ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా అవకాశం ఇవ్వాలని కోరుతూ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పరిశీలకులు మాజీ పార్లమెంటు సభ్యులు జగిత్యాల జిల్లా ఇంచార్జ్ డాక్టర్ జై కుమార్ కు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు శుక్రవారం సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లతో కలిసి కాంగ్రెస్ కమిటీ పరిశీలకులకు పక్రుద్దీన్ రామ్ కేతువురి వెంకటేష్ ఎంఏ బాసిత్ నియోజకవర్గంలోని నాయకులు.కార్యకర్తలతో కలిసి దరఖాస్తును అందజేశారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న జిల్లా నూతన అధ్యక్షుల ఎన్నికల్లో భాగంగా జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా తనకు అవకాశం ఇవ్వాలని కోరుతూ శుక్రవారం జగిత్యాల లో జరిగిన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో దరఖాస్తులు అందజేసినట్లు జువ్వాడి నర్సింగ్ రావు తెలిపారు అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పరిశీలకులు మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ జై కుమార్ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాజీ మంత్రి జీవన్ రెడ్డి ప్రభుత్వ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లకు పూల బోకేలు అందజేసి శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బంద్ కు పిలుపు.బీసీలు

మల్లాపూర్ అమృత్ తెలంగాణ అక్టోబర్ 17 మండల కేంద్రమైన మల్లాపూర్ లో వివిధ పార్టీల బీసీ నాయకులు మరియు జేఏసీ నాయకులు కార్యకర్తలు పార్టీల కతీతంగా భరత మాత విగ్రహం వద్ద బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలంటూ నినాదాలతో ధర్నాకు దిగారు తదనంతరం స్థానిక వేంకటేశ్వర దేవాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ బీసీలకు 42%రిజర్వేషన్లు వచ్చేంతవరకు పార్టీలకతీతంగా అందరు ఐకమత్యంగా పోరాడాలని , రిజర్వేషన్లు ఎవరో పెట్టే బిచ్చంకాదని మన హక్కుగా భావించి సాధించుకోవాలని ,ఇంట్లో కూర్చొని ఇవ్వమంటే ఎవరు ఇవ్వరని కలిసికట్టుగా పోరాడితేనే ఏదైనా సాదించుకోవచ్చని బీసీ లనుద్దేశించి మాట్లాడారు, ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని మండిపడ్డారు ఉద్యమం తీవ్ర రూపం దాల్చక ముందే ప్రభుత్వం మేల్కోనాలని వివిధ పార్టీల నాయకులు హెచ్చరించారు.రేపు అందరు స్వచ్ఛందంగా తమ తమ వ్యాపారాలు ,విద్యా సంస్థలు మూసివేసి బంద్ కు సహకరించాలని కోరారు .



# రేపటి బంధుకు ప్రజలు వ్యాపార వేత్తలు విద్యాసంస్థలు సహకరించలి.



మెట్ పల్లి అమృత్ తెలంగాణ అక్టోబర్ 17: బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని రేపు బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి రాజకీయ అఖిలపక్ష కమిటీ నాయకులుబీసీ జేఏసీ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రేపు శనివారం రోజున బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించి వెంటనే బీసీ బిల్లును ఆమోదించాలని మెట్పల్లిలో కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ సీపీఐ బిసి జేసి నాయకులు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. విద్యాసంస్థలు వ్యాపార వర్గాలు పెట్రోల్ బంకులు ఆర్టీసీ బస్సులు బ్యాంకులు స్వచ్ఛందంగా బందుకు సహకరించాలని కోరారు ఈ సమావేశంలో నాయకులు పుప్పాల లింబాద్రి, బొడ్ల రమేష్, తోగిటి నర్సింగ్ రావు,అంజయ్య, బొమ్మలశంకర్,ఆకుల ప్రవీణ్,మొరపుజలంధర్, ఆకుల శ్రీనివాస్, మొరపుతేజ. సంగు గంగాధర్, బొడ్ల ఆనంద్, పుప్పాల అంజయ్య బొడ్ల నరేష్ దోమకొండ రమేష్, రంజిత్, రమేష్ యాదవ్, సంగు అంజయ్య, బొడ్లా అంజయ్య, ఆకుల సంజీవ్, సిపిఐ నాయకులు పలు కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# వలిమా (రిసెప్షన్) లో పాల్గొన్న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్




అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ : బోథ్ పట్టణ కేంద్రానికి చెందిన షేక్ అలీం కుమారుడు షేక్ మోబీన్ గారి వలిమా (రిసెప్షన్) లో పాల్గొని, శుభాకాంక్షలు తెలిపిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ఆయన వెంట నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## 'వార్' బ్యూటీ హొయలు చూశారా!



తెలుగులో నాని హీరోగా నటించిన 'ఆహా కళ్యాణం' సినిమాలో హీరోయిన్‌గా నటించిన ముద్దుగుమ్మ వాణి కపూర్. తెలుగులో నాని హీరోగా నటించిన 'ఆహా కళ్యాణం' సినిమాలో హీరోయిన్‌గా నటించిన ముద్దుగుమ్మ వాణి కపూర్. సినిమా ఇండస్ట్రీలో తెరంగేట్రం చేసిన చాలా కాలం తర్వాత బ్రేక్ దక్కింది. 2013లో శుద్ధ దేశీ రొమాన్స్ సినిమాతో ఇండస్ట్రీలో నటిగా అడుగు పెట్టిన వాణి కపూర్ ఆ తర్వాత చేసిన ఆహా కళ్యాణం, బేఫికర్ సినిమాలు పెద్దగా ఆడకపోవడంతో దాదాపు అయిదు సంవత్సరాలు హిట్ కోసం వెయిట్ చేయాల్సి వచ్చింది. ఎప్పుడైతే ఈ అమ్మడికి హృతిక్ రోషన్ 'వార్' సినిమాలో నటించే అవకాశం దక్కిందో అప్పుడే ఈ అమ్మడి ఫేట్ మారిపోయింది. బాలీవుడ్‌లో వార్ సినిమా ఈమెకు బ్రేక్ ఇచ్చింది. ఆ సినిమా తర్వాత వరుసగా సినిమాలు చేస్తూ బిజీగా ఉంది. వార్ సినిమా తర్వాత వాణి కపూర్ బాలీవుడ్‌లో 2021లో బెల్ బాటమ్, చండీగఢ్ కరే ఆషికి సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమాలు సైతం వాణి కపూర్ క్రేజ్‌ను పెంచాయి. స్టార్ హీరోల సినిమాల్లో నటిస్తూ ఉండటంతో ఈ అమ్మడి క్రేజ్ పెరుగుతూ బాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్స్ జాబితాలో చేరింది. ప్రస్తుతం ఈ అమ్మడు బాలీవుడ్ టాప్ స్టార్ హీరోయిన్‌గా కొనసాగుతున్న విషయం తెల్సిందే. ప్రస్తుతం ఈ అమ్మడి చేతిలో నాలుగు సినిమాలు ఉన్నాయి. ఈమె నటించిన రైడ్ 2 సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. ఆ సినిమా విజయంపై వాణి కపూర్ చాలా నమ్మకంగా కనిపిస్తుంది. సినిమాల్లో ఈ మధ్య కాలంలో చాలా బిజీ అయిన వాణి కపూర్ సోషల్ మీడియాలో భారీ ఫ్యాన్ ఫాలోయింగ్‌ను సొంతం చేసుకుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ అమ్మడు దాదాపుగా 80 లక్షల ఫాలోవర్స్‌ను సొంతం చేసుకుంది. తన ఫాలోవర్స్‌ని ఎంటర్ టైన్ చేయడం కోసం వాణికపూర్ రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేయడంతో పాటు, రెగ్యులర్ సినిమా అప్‌డేట్స్, తన పర్సనల్ లైఫ్ కి సంబంధించిన ఫోటోలు, వీడియోలను షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా మరోసారి ఈమె తన అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. ఎప్పటిలాగే ఈసారి కూడా అందంతో ఆకట్టుకుంది. కలర్ఫుల్ ప్రోమో! లాంగ్ ఫ్రాక్‌లో సింపుల్ మేకోవర్‌తో, లూజ్ హెయిర్ స్టైల్‌తో సింప్లీ సూపర్ అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇంతటి అందగత్తెకు చాలా ఆలస్యంగా ఆఫర్లు వస్తున్నాయని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. మరికొందరు వాణి కపూర్ వయసు పెరుగుతున్నా కొద్ది మరింత అందంగా కనిపిస్తుందని అంటున్నారు. ప్రస్తుతం ఈమె నటిస్తున్న సినిమాల్లో రైడ్ 2 తో పాటు మరో రెండు లేదా మూడు సినిమాలు ఈ ఏడాదిలోనే ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు

## సౌత్ డైరెక్టర్లకు సిగ్నల్ పంపిన 'సాహో' బ్యూటీ



సాహో చిత్రంలో శ్రద్ధా కపూర్, జాక్విలిన్ ఫెర్నాండెజ్, మదిరా భేడి లాంటి భామలు నటించిన సంగతి తెలిసిందే. సాహో చిత్రంలో శ్రద్ధా కపూర్, జాక్విలిన్ ఫెర్నాండెజ్, మదిరా భేడి లాంటి భామలు నటించిన సంగతి తెలిసిందే. వీళ్లతో పాటు పోలీస్ అధికారి పాత్రలో కనిపించింది ఈవ్ లిన్ శర్మ. వాజీ నగరంలో స్పెషల్ పోలీసాఫీసర్ వింగ్ లో పని చేసే హాటెస్ట్ పోలీస్ అధికారిగా .. నీల్ నితిన్ కొలీగ్ గా కనిపించింది శర్మ గాళ్. అయితే సిన్సియర్ పోలీస్ అధికారిణిగా యూనిఫాంలో కనిపించిన ఈవ్ లిన్ ఒరిజినల్ గా బోల్డ్ అమ్మాయి. ప్రస్తుతం పెళ్లయి ఒక బిడ్డ తల్లి కూడా. అయినా కానీ తనలో ఎంతమాత్రం వేడి తగ్గలేదు అనేందుకు ఇదిగో ఇక్కడ ఈ ఫోటోనే ప్రూఫ్. నన్ను ఇలా చూస్తే జీవితం తలకిందులే! అనేంతగా కవ్విస్తోంది మరి. వేడి పెంచడం ఈ అమ్మడి రెగ్యులర్ హ్యాబిట్. సుదీర్ఘ కాలం బాలీవుడ్ లో ఉన్నా ఈవ్ లిన్ పెద్ద స్టార్ కాలేకపోయింది. బాలీవుడ్ లో యే జవానీ హై దివానీ– యారియాన్ లాంటి చిత్రాల్లో నటించిన ఈ భామ స్టార్ గా బిజీ అయిపోతుందని భావించినా ఆశించిన రేంజుకు చేరలేకపోయింది. బాలీవుడ్ లో సరైన గాడ్ ఫాదర్ లేకపోవడంతో ఈవ్ లిన్ కెరీర్ జర్నీ ఆశించినంతగా సాగలేదు. ఆ క్రమంలోనే ఆస్ట్రేలియలో డాక్టర్ వృత్తిలో ఉన్న తుషాన్ ని వివాహం చేసుకుంది. ఇక పెళ్లి తర్వాతా ఈవ్ లిన్ నటనా కెరీర్ మరింత నెమ్మదించింది. ప్రస్తుతం బాలీవుడ్‌లో రీఎంట్రీ కోసం సిద్ధమవుతోంది. మారిన ట్రెండ్ లో సౌత్ లోను నటించేందుకు ఈ భామ సిద్ధమేనని నిర్మాతలకు సిగ్నల్స్ పంపుతోందట. తాజాగా ఈవ్ లిన్ స్వయంగా షేర్ చేసిన రెడ్ హాట్ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారింది. ఈ ఫోటోగ్రాఫ్స్ లో ఈవ్ లిన్ స్పెషల్ గా కనిపిస్తోంది. అమ్మగా మారడానికి ముందు జీవితంలో ఇలా ఉన్నాను. మరపురాని ఇండియా షూట్‌కి తిరిగి వస్తున్నాను – ఎందుకంటే కొన్ని క్షణాలు రెండవ స్పాట్‌లైట్‌కు అర్హమైనవిఅని తాజా ఫోటోషూట్ కి క్యాప్షన్ ఇచ్చింది.

## నెహా షెట్టీ.. డైమండ్ లాంటి గ్లామర్ డోస్



తెలుగు తెరపై ఆకట్టుకునే అందంతో పాటు స్టైల్ స్టేట్‌మెంట్‌ను మిక్స్ చేస్తూ దూసుకుపోతున్న నెహా షెట్టీ.. తన లేటెస్ట్ ఫోటోషూట్‌తో మరోసారి సోషల్ మీడియాను షేక్ చేసింది తెలుగు తెరపై ఆకట్టుకునే అందంతో పాటు స్టైల్ స్టేట్‌మెంట్‌ను మిక్స్ చేస్తూ దూసుకుపోతున్న నెహా షెట్టీ.. తన లేటెస్ట్ ఫోటోషూట్‌తో మరోసారి సోషల్ మీడియాను షేక్ చేసింది. డ్రీమ్‌లా కనిపించే ఓ వైట్ లెహంగా లుక్‌లో నెహా చేసిన అటిట్యూడ్ పోస్.. ఫ్యాషన్ వలయంలో ఉన్నవారిని ఆకట్టుకుంది. ఈ లుక్‌లో ఆమె 'ఐ వాక్‌డ్ అవుట్ ఆఫ్ ఎ డ్రీమ్ బట్ మేక్ ఇట్ ఫ్యాషన్' అని క్యాప్షన్ పెట్టింది. వైట్ లెహంగాలో నెహా షెట్టీ రాయలుక్‌లో బ్యూటీఫుల్ అనే కామెంట్స్ వస్తున్నాయి. ఈ లుక్‌లో ఆమె ఫోటోలపై నెటిజన్ల నుంచి భారీ స్పందన వచ్చింది. స్పెషల్‌గా ఆమె క్యారిజ్మా, మేకప్, జ్యూవెలరీ అన్నీ బ్యూటిఫుల్‌గా బ్యాలెన్స్ అయ్యాయి. ప్రత్యేకించి ఆమె ఇచ్చిన ఐ ఎక్స్‌ప్రెషన్స్ ఈ ఫోటోలకు ఎనలేని గ్రేస్ తెచ్చాయి. నెహా షెట్టీ కెరీర్ విషయానికి వస్తే.. ఆమె మొదటిగా కన్నడ సినిమాల ద్వారా సినీ ప్రపంచంలోకి అడుగుపెట్టింది. తరువాత తెలుగు ఇండస్ట్రీలో డీజే టిల్లు వంటి సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆమె గ్లామర్‌తో పాటు ప్రొఫెషనల్ పెర్ఫార్మెన్స్ కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. 'రూల్స్ రంజన్', 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' వంటి సినిమాల్లోనూ నెహా నటనకు మంచి మార్కులు వచ్చాయి.






ఈశాన్యామహేశ్వరి

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com